

# రైతు వ్యతిరేక విధానాలు తిప్పికొట్టండి

- రైతుల సమస్యలు పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- రైతాంగం రుణాలను మాఫీ చేయాలి
- ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం జోడించి మద్దతు నిర్ణయించాలి
- సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు
- అఖిల భారత రైతు కూలీ సంఘం జనరల్ కౌన్సిల్ ప్రారంభం



**శామ్, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, రైతుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, రైతాంగం రుణాలను మాఫీ చేయాలని, స్వామినాథన్ సిఫారుసును సవరించి ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం జోడించి మద్దతు నిర్ణయించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంధా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ బుధవారం ఉర్దూఘర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ యంయల్ ప్రజాపంధా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రైతు కూలీలు పేద కార్మికులు ఉపాధి కూలీలు కర్షకులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని దుయ్యపట్టారు. 1947కు ముందు నుండి, 47 తర్వాత దేశంలో ఉత్పత్తి వ్యవస్థలో వస్తున్న పెట్టుబడిదారీ మార్పులను దృష్టిలో పెట్టుకొని అఖిల భారత రైతు కూలి సంఘాన్ని, రైతులను ,వ్యవసాయ కార్మికులను వేరు, వేరు సంఘాలుగా విభజించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జనరల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం ద్వారా నిర్ణయించిందన్నారు. ఇకనుండి అఖిలభారత రైతుకుల సంఘంలో సంఘం పేరుతో కాకుండా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం గాను, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం గాను రాష్ట్రంలో పనిచేస్తాయని తెలిపారు. ఈ కౌన్సిల్లో తదితర తీర్మానాలను ఆమోదించడం జరిగిందన్నారు. స్వామినాథన్ సిఫారసులను సరించి ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం జోడించి మద్దతు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే రైతాంగం రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జనరల్ కౌన్సిల్‌కు అధ్యక్ష వర్గంగా గోకినపల్లి వెంకటేశ్వరరావు సాయం చిన్నచంద్రన్న. వి.ప్రభాకర్ వ్యవహరించారు. ఈ జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, ఉపాధ్యక్షులు గుమ్మడి నరసయ్య, కేజీ రామచంద్రన్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దా బిక్షం, అమర్లపూడి రాము, జాటో కృష్ణ. నాయని రాజు, ఆవుల వెంకటేశ్వర్లు, గుర్రం అచ్చయ్య, పి సతీష్, బి.ధర్మ, ఆర్.మదుసూదన్ రెడ్డి, ప్రసాద్, బోస్, రాంబాబు, భాస్కర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 21న చలో కలెక్టరేట్

## జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన పీడీఎస్‌యూ

**శామ్, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, కాస్మోటిక్ విడుదల చేయాలని, ధరలకు అనుగుణంగా మిస్ చార్జీల పెంపుదలకై పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 21న చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సంధ్య, కాంపాటి పృథ్వీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో జరిగిన పిడియస్‌యూ ముఖ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడచిన మూడు విద్యాసంత్సరాలకు సంబంధించిన ఫీజు బకాయిలను 3500 కోట్లను విడుదల చేయకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని దీనితో ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న సందర్భంలో ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు హాల్ టికెట్స్ ఇవ్వకుండా జాప్యం చేస్తాయో అనే భయాందోళనకు గురవుతున్నారు. స్కాలర్షిప్ ల మీదనే ఆధారపడి పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో చదివే విద్యార్థులు మరియు సుదూర ప్రాంతాల నుండి విద్యాసంస్థలకు హాజరయ్యే విద్యార్థులు తమ రవాణా ఖర్చులు,పార్యపుస్తకాలు పరీక్షా ఫీజులు, మెయింటెనెన్స్ ఖర్చులు ఎలా భరించాలి అనే భయాందోళనతో ఉన్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా ఫిజు బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు 2014లో మెస్ చార్జీలు పెంచుతున్నామని కొంత ఉపశమనాన్ని కల్పించినా ఎనిమిది సంవత్సరాలలో ధరలు ఆకాశాన్ని అంటుకుంటున్నాయని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్కసారి మెస్ చార్జీలు పెంచకపోవడం బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ చార్జీలలో పాఠశాల విద్యార్థులకు ఒక్క పూటకు పది రూపాయలు, కళాశాల విద్యార్థులకు 16 రూపాయలు మాత్రమే కేటాయించడం బాధాకరమని ప్రస్తుత మెనూ పెరుగుతున్న ధరలను బేరిజ్ చేసుకుంటే నక్కకు నాగలోకానికి ఉన్న చందంగా ఉందని వారు అన్నారు. జైలు ఖైదీలకు సైతం మెరుగైన భోజనాన్ని అందిస్తున్న మన పాలకులు నేటి బాలలే రేపటి పౌరులు అంటున్న విద్యార్థులకు మాత్రం భోజనం నాణ్యతను ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం పెంచలేకపోతుందని, ఎందుకు సవతి తల్లి ప్రేమను విద్యార్థుల పట్ల చూపుతుందని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్,కాస్మోటిక్స్,మెస్ చార్జీల పెంపుదలకై కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని వారు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బానో తు నరేందర్,జిల్లా నాయకులు రంగవల్లి,రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ ట్రైపాట్రైట్ కోఆర్డినేషన్ సమావేశం

**శామ్, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**




సింగరేణి కార్పొరేట్ కార్యలయంలోని బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సిఎంపిఎఫ్ ట్రైపాట్రైట్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డైరెక్టర్ పా ఎస్.చంద్రశేఖర్ మరియు జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె.బసవయ్య, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.కనకమ్మ, టిబిజికేఎస్ యూనియన్ నాయకులు జేబి మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పా ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ... సిఎంపిఎఫ్ నూతన నిబంధనల ప్రకారం ఆన్ రోల్‌లో ఉన్న ఉద్యోగుల అందరి వద్ద నుండి నామినేషన్ లు తీసుకోవలసినదిగా ఉత్తర్వులు జారీ చేశామని తెలియజేశారు. అదే విధంగా కాంట్రాక్ట్ కార్మికుల సిఎంపిఎఫ్ నిలువల ను వీలైనంత త్వరగా తెలియజేయాలని సిఎంపిఎఫ్ అధికారులను కోరారు. సిఎంపిఎఫ్ ప్రధాన కార్యాలయాన్ని ఎక్కువ మంది కార్మికులకి అందుబాటులో ఉంచి విలువైన సేవలందించడానికి ధన్‌బాద్ నుండి రాంచికి మార్చడం జరిగినదని తెలిపారు. సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.కనకమ్మ మాట్లాడుతూ అతి త్వరలో కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సిఎంపిఎఫ్ నిలువల వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. అంతే కాకుండా కంపెనీ లో పని చేసే కాంట్రాక్ట్ కార్మికులందరిని సిఎంపిఎఫ్ పరిధిలోనికి తీసుకురావాలని కోరారు. అనంతరం హెడ్ ఆఫీస్ న్యూ కాన్ఫరెన్స్ హాల్ నందు పెన్షన్ అదాలత్ కూడా నిర్వహించబడినది. ఈ సమావేశానికి కార్పొరేట్ ఏరియాకి చెందిన విశ్రాంత ఉద్యోగులు హాజరై లైఫ్ సర్టిఫికేట్ అందజేయటంలో వారు ఎదురుకొంటున్న సమస్యలను వివరించారు. దేనికి స్పందిస్తూ సిఎంపిఎఫ్ అధికారులు పెన్షన్ సమస్యల పరిష్కారానికి మొబైల్ 9490345763ను తెలియజేశారు. ఎటువంటి సమస్యలకైనా పై నంబర్ కు వాట్సాఆప్ చేసినట్టైతే వీలైనంత త్వరగా పరిష్కారం జరుగుతుందని తెలియజేశారు.

ఈ సమావేశాలలో జిఎం ఈఈ సెల్ ఏ.కుమార్ రెడ్డి, జిఎం ఫైనాన్స్ ఎం.సుబ్బారావు, ఏజిఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, డిజిఎం పర్సనల్ వెల్ఫేర్ కె.శ్రీనివాసరావు, ఎస్.రమేష్, జివి కిరణ్ కుమార్, పిఎం శ్రీ వైవిఎల్ వరప్రసాద్, డివైపిఎం ముకుంద సత్యనారాయణ, ఫైనాన్స్ మేనేజర్ పి.రాజేశ్వర్, ఎస్ఈ సివిల్ బి.రాజేంద్రకుమార్, సీనియర్ పిఓ గట్టు స్వామి, పసికంటి శ్రీనివాస్, సిఎంపిఎఫ్ నుండి పిఎఫ్ ఇన్స్పెక్టర్ పి చిరంజీవి, పిఎంఆర్ ప్రసాద్, బి.వెంకటేశ్వర్లు, ఎస్.మధుబాబు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.